ChimataMusic.com

# నెర జాణవులే.. వర వీణవులే..

**చిత్రం: ఆదిత్య 369 (1991)**
**పాడినవారు: S P బాలు, జిక్కి, S P శైలజ**
**గీత రచయిత: వేటూరి**
**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

ఆమె: ఆ ఆ.. అ అ ఆ.. ఆ అ ఆ.. ఆ అ ఆ ఆ.. ఆ ఆ.
నెర జాణవులే.. వర వీణవులే..
కిలికించితాలలో॥

ఆహహహ్.. జాణవులే.. మృదుపాణివిలే..
మధు సంతకాలలో॥

కన్నులలో.. సరసపు వెన్నెలలే..
సన్నలలో.. గుసగుస తెమ్మెరలే..
మోవిగని మొగ్గగని మోజుపడిన వేళలో॥

జాణవులే.. వర వీణవులే..
కిలికించితాలలో॥

ఆహహహ్.. జాణవులే.. మృదుపాణివిలే..
మధు సంతకాలలో॥

## చరణం 1:

మోమటు దాచీ.. మురిపెము పెంచే.. లాహిరిలో..
అహహాహహ... ఒహోహెూ హోహ్హోహెూ..
మూగవుగానే.. మురళిని ఊదే.. వైఖరిలో

చెలి ఒంపులలో హంపి కళ ఊగే ఉయ్యాల..
చెలి పయ్యెదలో తుంగ అలా పొంగే ఈ వేళ..
మర్యాదకు విరిపానుపు సవరించవేమిరా!!

జాణవులే.. వర వీణవులే..
కిలికించితాలలో!!

ఆహహహ్.. జాణవులే.. మృదుపాణివిలే..
మధు సంతకాలలో!!

కన్నులలో.. సరసపు వెన్నెలలే..
సన్నలలో.. గుసగుస తెమ్మెరలే..
మోవిగని మొగ్గగని మోజుపడిన వేళలో!!

జాణవులే.. వర వీణవులే..
కిలికించితాలలో!!

ఆహహహ్.. నెర జాణవులే.. మృదుపాణివిలే..
మధు సంతకాలలో!!

## చరణం 2:

అతడు: చీకటి కోపం చెలిమికి లాభం కౌగిలిలో..
అహహాహహ... ఒహోహెూ హోహోహెూ..
వెన్నెల తాపం వయసుకు ప్రాణం ఈ చలిలో!!

చెలి నా రతిలా హారతిలా నవ్వాలీవేళ..
తొలి సోయగమే ఓ సగము ఇవ్వాలీవేళ..
పరువానికి పగవానికి ఒక న్యాయమింక సాగునా!!

**ఆమె:** జాణవులే.. వర వీణవులే.. కిలికించితాలలో!!
ఆహహహ..
**అతడు:** జాణవులే.. మృదుపాణివిలే..
మధు సంతకాలలో!!

**ఆమె:** కన్నులలో.. సరసపు వెన్నెలలే..
**అతడు:** సన్నలలో.. గుసగుస తెమ్మెరలే..
మోవిగని మొగ్గగని మోజుపడిన వేళలో!!

జాణవులే.. అహహ.. వర వీణవులే..
కిలికించితాలలో!!

ఆహహహ.. జాణవులే.. మృదుపాణివిలే..
మధు సంతకాలలో!!